## ''కవులు'', ''కవి సామ్రాట్టు''

మోహన్, సుందర్, శంకర్ ముగ్గురూ స్నేహితులు. మోహన్‌కి శ్రీశ్రీ అంటే ఇష్టం. సుందర్‌కి కృష్ణశాస్త్రి అంటే ఇష్టం. శంకర్‌కి శ్రీశ్రీ, కృష్ణశాస్త్రి కంటే విశ్వనాథవారంటేనే ఇష్టం.

స్నేహితులు ముగ్గురూ ఒక దగ్గర కూర్చొని చర్చకి దిగారు. తేనెలొలుకు తీయని తెనుగు (తెలుగు) అన్ని భాషలందు లెస్స అని అనుకుని క్రింది విధంగా చర్చను సాగించారు, దాని ప్రతి నిధుల గురించి.

''మోహన్: శ్రీశ్రీ ఒక ఆణిముత్యంలాంటివాడు.
సుందర్: కృ.శా. ఒక పగడం లాంటివాడు.
మోహన్: శ్రీశ్రీ ఒక నీలం.
సుందర్: కృ.శా. ఒక ఇంద్రనీలం.
మోహన్: శ్రీశ్రీ ఒక వజ్రం.
సుందర్: కృ.శా. ఒక వైఢూర్యం.
మోహన్: శ్రీశ్రీ ఒక మరకతం.
సుందర్: కృ.శా. ఒక పచ్చ.
మోహన్: శ్రీశ్రీ ఒక మాణిక్యం.
సుందర్: కృ.శా. ఒక సూర్యకాంతం.
మోహన్: శ్రీశ్రీ పుష్యరాగం.
సుందర్: కృ.శా. గోమేధికం.
మోహన్: శ్రీశ్రీ వైతాళికుడు, సర్వమయ జలధి. ఉపాసికుడు.
సుందర్: కృ.శా. కాయస్థుడు, రసరాగ ధ్వని రసికుడు.
మోహన్: శ్రీశ్రీ శ్రామిక, పీడిత జనావళి చైతన్య ప్రతినిధి. మానవ త్యాగం, శాంతి భద్రతల, ప్రేమా నురాగాల స్రవంతులకు అంకితం. ఒక వెలుగు.
సుందర్: కృ.శా. శృంగార, లలిత, లావణ్య, సుకు మార, మార్దవ, మకరంద పదజాలానికి అంకితం. ఒక కాంతి.
శంకర్: ఒరేయ్ అబ్బాయిలూ! ఆ మహానుభావులు మీరన్నట్టు ఎవరూ కాదు- కవులు. కానీ విశ్వనాథవారు కవిసామ్రాట్టు'' అని చర్చను ముగింపు చేశాడు చిరునవ్వుతో.

—కె.ఆర్.రావు


## ఏం చేస్తానా?

ఇంటర్వ్యూ పూర్తి అయింది.

''ఈ ఉద్యోగం నీకు ఇవ్వము. ఇప్పుడు నీవు నన్నేం చేస్తావ్?'' ఉద్యోగం ఇచ్చే ఆఫీసరు అడిగాడు హేళనగా.

''ఇప్పటికిప్పుడు ఏమి చేయనండి. మీరు బయటకి వస్తారు చూడండి అప్పుడు చేస్తానండి ఏదోవకటి'' అని చెప్పేసి బైటకి వచ్చాడు అభ్యర్థి.

భారీ చిత్రములను మాత్రమే నిర్మించే జై వీరహను మాన్లు క్రియేషన్స్ వారి పతాకాన 'రావణ సంహారం' అనే పౌరాణిక సినిమాని తీస్తున్నారు. చాలా వరకు షూటింగ్ అయిపోయింది. ఆ రోజున స్టూడియో అంతా గందరగోళంగా వుంది. ఆ రోజున రావణుడు. మారీచుడను మాయలేడి రూపంలో పంపి సీతమ్మ వారిని అపహరించే సీను తీస్తున్నారు. మాయలేడి వెనుక పరిగెట్టవలసిన రాముడి పాత్రధారి ఇంకా



# నేచురాలిటీ

–ఎమ్. సుభాకర్

రాలేదు. అక్కడ ఉన్న వాళ్ళంతా కంగారుగా వున్నారు. డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టరూ సీత, లక్ష్మణ పాత్రధారులకు డైలాగ్స్ చెపుతున్నారు. కెమెరా మెన్ ఏంగిల్స్ చూసుకుంటున్నాడు. వాళ్ళందరి లోనూ రాముడి పాత్రధారి ఇంకా రాలేదని కోపం. ముంచుకొస్తోంది. ఇంతలో సర్రున దూసుకొచ్చింది ఒక ఎర్ర మారుతీ కారు. అందులోంచి రాముని పాత్రధారి దిగి వీళ్ళందరి వదనాలు పరీక్షించి పరిస్థితి అర్థం చేసుకొని హడావిడిగా మేకప్ రూమ్‌లోకి ప్రవేశించి తన మేకప్ తానే పూర్తి చేసుకుని వెంటనే సెట్‌లోకి వచ్చాడు. అసిస్టెంట్ డైరక్టర్ రాముడికి సీన్ చెప్పాడు. సెట్‌లోని అందరూ చాలా టెన్షన్ గా వున్నారు. సీత, రాముడు, లక్ష్మణుడు పర్ణశాల దగ్గర నించున్నారు. ఒక అందమయిన లేడి పిల్లను పర్ణశాల దగ్గర వుంచారు. ఇంక సీత దాన్ని చూడగానే కోరింది. రాముడింక మాయలేడి వెనుక పరిగెట్టవలసి వుంది. మళ్ళీ సెట్‌లోని వాళ్ళందరిలోనూ టెన్షన్. రాముడు మాయలేడి వెనుక పరిగెడుతున్నాడు. ఇంతలో కట్ అనే శబ్దం వినపడింది. రాముని పాత్రధారి వెనక్కి తిరిగాడు. అసిస్టెంట్ డైరెక్టర్ నేచురల్‌గా లేదను కునే సరికి రాముడు ఇంకా అందంగా పరిగెత్త సాగాడు. మళ్ళీ కట్. ఈ విధంగా పది, ఇరవై సార్లు జరిగేసరికి

''ఏమండి ఈ సారయినా పండగకి మంచి చీర కొనాలి'' ముద్దులు గుడుస్తూ అడుగుతోంది పద్మ భర్త ఛాతీ మీద వేళ్ళ కొనలతో ఆడుకుంటూ.

అప్పుడే అలిసిపోయాడేమో ''ఇప్పుడున్న చీరలు చాల లేదా. అయినా ఇప్పుడు చీరలో ఉన్నావా'' అన్నాడు దూరంగా వున్న ఆమె బట్టలను చూపిస్తూ సూర్యం.

''ఎప్పుడూ ఇల్లాగే ఉండమనా మీ ఉద్దేశం. అవునులెండి! ఏదో రకంగా చీరలు కొనకుండ తప్పించుకుందమని'' నెత్తిమీద ఓవర్ హెడ్ టాంక్ బద్దలయిపోవటంతో సూర్యం సర్దుకుని ''అలాగేలే'' అన్నాడు.

పద్మ సూర్యంలో ఒదిగిపోయింది. ఆ మర్నాడే వాళ్ళిద్దరూ బట్టల షాపుకి వెళ్ళారు. వీళ్ళను దూరం నుంచి చూస్తూనే షాపులో గుమస్తాలు బితుకుగాను, షావుకారు హుషారుగానూ ముఖ కవళికలు ప్రదర్శిం చారు.

ఇంచుమించు షాపంతా తిరగవేయించిన తర్వాత ''ఈ చీర బావుంది కదండి'' అన్నది పద్మ కళ్ళు గారంగా తిప్పుతూ.

అప్పటికే అలసిపోయిన సేల్స్‌మెన్ ఆతృతగా చూసాడు.

అదే స్థితిలో వున్న సూర్యం మాత్రం డిప్లమేటిగ్గా



సీతకి (సీత పాత్రధారికి) కోపం వచ్చింది. ఆమె డైరక్టుగా డైరెక్టర్ దగ్గరకు వెళ్ళి మీరు తొందరగా ఈ సీను ముగించాలి. అవతల నాకు భారతంలో ద్రౌపది షూటింగ్ టైమవుతోంది అంది విసురుగా. అక్కడ నుంచి డైరెక్టర్ బతిమాల సాగాడు. అంతలో హీరోయిన్ "సర్లేండి ఇంకో అరగంట ఛాన్స్ ఇస్తున్నాను. ఇంతకీ టైమెంతయ్యింది. అనే సరికి పది కొండున్నర అని సెలవిచ్చాడు రాముడి పాత్రధారి. అప్పుడు సెట్‌లోని అందరిలోను చిరునవ్వు తాండవిస్తోంది. మేకప్‌మెన్ తన తప్పేమీ లేదని సర్దేసుకున్నాడు. డైరక్టర్‌కి, అసిస్టెంట్ డైరెక్టర్‌కి అప్పుడు అర్థమయ్యింది. నేచురాలిటీ ఏమిటో. రాముడి చేతి వాచీ తీయించేసారు. ఇంతలో లేడి పారిపోతోందనే సరికి రాముడు దాని వెనుక పరిగెత్తసాగాడు. ఇంతలో డైరెక్టర్ దగ్గర కొచ్చి ఈ సీను చాలా బాగా చేసారు అనే సరికి రాముడి మొహం చాటంత అయ్యింది.



"గుడ్ సెలక్షన్" అన్నాడు. అంతకంటె మాట్లాడటానికి అతనికి ఓపిక లేదు.

తనకు నచ్చిన చీర కొనుక్కున్న పద్మ ఆ పండగ ఆనందంగానే గడిపింది. అసలే అందమైన మనిషేమో ఆ కొత్త ఎర్ర చీరలో ఆమె మరీ అందంగా కనపడింది.

"అవునూ ఆ మధ్య కొనుక్కున్న పచ్చ చీర ఏమయిందో అన్నాడు సూర్యం ఒక ఉదయాన్నే పద్మ ఇచ్చిన కాఫీ కప్ అందుకుంటూ.'

"ఏమిటి దొరగారు పొద్దున్నే చీరల ఆరా మొదలుపెట్టారు" అన్నది పద్మ నవ్వుతూ.

"అబ్బే ఏం లేదు ఆ చీరలో నువ్వు బాగుంటావని" అన్నాడు తనూ నవ్వుతూ.

"అంటే మిగతా చీరలలో బాగుండనా. చీరల అందం తప్పించి నేను బాగుండనా. చీరలే నా కంటే బాగుంటాయా. చీరలు లేకుండా నే......"

కాఫీతో పొలమారింది. చేతిలో పేపర్ నేలవాలిపోయింది.

"అబ్బే అది కాదు. చీర లేకుండా నువ్వు......"

"చాల్లెండి. బుకాయించకండి. అయినా నా చీరల గురించి మీ కెందుకు. అడిగారుకాబట్టి చెపుతున్నాను. రంగు వెలిసిపోయిందని మన పనమ్మాయి కిచ్చాను" అన్నది.

"అంత కొత్త చీర రంగు వెలవట మేమిటి సరిగ్గా చూసి కొనుక్కోలేదా?"

"అదీ మీ అమ్మగారు పెట్టిన చీర. రంగు వెలవకుండా వుంటుందా "మూతి మూడు వంకరలు తిప్పుతూ అన్నది.

సూర్యానికి చిరాకు వేసింది తన తల్లి కొన్న చీర మీద ఆమె చేసిన విమర్శకు, అదీ కాక ప్రతి చీర పనమ్మాయి కిచ్చే పద్మ అలవాటుకు.

అంతవరకూ పనమ్మాయి ఎవరో సూర్యానికి తెలియదు. కానీ ఆ రోజు పద్మ ఇచ్చిన పచ్చ చీరతో కనబడిన ఆ అమ్మాయి అతనికి చాలా అందంగా కనపడింది.

ఒక సాయంత్రం ఆఫీస్ నుండి ఇంటి కొచ్చిన సూర్యానికి వంటింట్లో ఎర్ర చీరతో పని చేసుకుంటున్న అమ్మాయి కనపడింది.

అమ్మో అప్పుడే ఈ ఎర్ర చీర కూడా నల్పు మారిపోయిందన్న మాట అనుకున్నాడు.

పద్మా అంటూ వెనక నుంచి ఆమెను వాటేసుకున్నాడు.

"అయ్యగారూ?" అంటూ దూరంగా జరిగిందా అమ్మాయి.

గుమ్మం దగ్గరికొచ్చిన పద్మ తీక్షణంగా కళ్ళల్లో నిప్పులు కురిపిస్తూ చూసింది. సూర్యం నిర్ఘాంతపోయినట్లు నిలబడ్డాడు.

"అబ్బే, మొన్న కొన్న ఎర్ర చీరలో ఉంటేను నువ్వే అనుకున్నాను" అన్నాడు తల దించుకుని.

"భలే వారండి!" అంటూ పద్మ నవ్వింది.

బతుకు జీవుడా అనుకున్నాడు సూర్యం. ఎందుకంటే అతనా క్షణంలో అదృష్టవంతుడు. *

## "గ్రాండ్ రిడక్షన్"

అప్పారావుకి మరుసటి రోజు ఉద్యోగానికి యింటర్వ్యూ వుంది. ఈసారి తప్పని సరిగా ఒక జత బూట్లు కొనాలని నిర్ణయానికి వచ్చాడు. ఈ కాలంలో జత బూట్ల ఖరీదు తలచుకుంటేనే గుండెల్లో రైళ్ళు పరిగెట్టాయ్. అయినా కొనాలనే నిర్ణయానికి వచ్చి - జేబులు తడుముకుంటే వంద రూపాయిల చిల్లర తగిలింది.

ఆలోచించగా అయిడియా ఫ్లాష్ అయింది. వెంటనే అమల్లో పెట్టడానికి బయలు దేరాడు.

* * *

ప్రఖ్యాతి చెందిన ఒక కంపెనీ జోళ్ల షాపు లోనికి ప్రవేశించాడు అప్పారావు.

డిజైన్ సెలెక్ట్ చేసి ఖరీదు చూస్తే, 225 రూపాయిల మీద పన్నులు అదనం అని వుంది. వెంటనే జేబు నుంచి యాభై రూపాయిల నోటు సేల్స్‌మన్‌కి అందించి,

"అడ్వాన్స్‌గా యిది వుంచి ఎడమ కాలి బూటు మాత్రం ప్యాక్ చేసి యివ్వండి- యింటి దగ్గర చూపించి- బాగుందంటే గంటలో వచ్చి మిగిలిన డబ్బులు యిచ్చి రెండో బూటు తీసుకెళ్తాను" అన్నాడు అప్పారావు.

"సాయంత్రంలోపు వచ్చి ఏ విషయం దయచేసి చెప్పండి" అంటూ ఎడమకాలు బూటు ప్యాక్ చేసి సేల్స్‌మన్ అప్పారావుకి అందించాడు.

* * *

అప్పారావు అదే ఊరిలో అదే కంపెనీకి చెందిన మరో షాపులోకి ప్రవేశించి ఏ డిజైన్‌లో అయితే బూటు తీసుకున్నాడో అదే డిజైన్ సెలెక్ట్ చేసి - ఈ సారి కుడి కాలికి - మళ్ళీ యాభై రూపాయిలు అడ్వాన్స్ ఇచ్చి - సాయంత్రం ఏ విషయం చెబుతానని తీసుకున్నాడు.

* * *

మరుసటి రోజు నుండి పైషాపులు ఏ వీథిలో న్నాయో కూడా మరచిపోయి ఠీవిగా యింటర్వ్యూకి అటెండ్ అయ్యాడు *

— ఎం. వెంకటేశ్వరరావు

## 'రా'(జకీయ) వారసులు!

నలుగురు గడుగ్గాయిపిల్లలు తమ తండ్రుల రాజకీయ (పార్టీ)ల గురించి యిలా మాట్లాడుకున్నారు:

1. బాలుడు: మా నాన్న కాపిటలిస్ట్!
2. బాలుడు: మా డాడీ కమ్యూనిస్ట్!
3. బాలుడు: మా ఫాదర్ సోషలిస్ట్!
4. బాలుడు: మా పితృదేవులు టెర్రరిస్టు!